**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.02.11.2017.**

## <u>సెల్‌ఫోన్ దొంగతనాలకు పాల్పడిన ఇద్దరు నిందితుల అరెస్ట్</u>

### *వారి వద్దనుండి రూ.15 వేలు విలువ చేసే 2 సెల్‌ఫోన్‌లు స్వాధీనం*

అజిత్‌సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి, లూనా సెంట్ వద్ద మరియు పటమట పోలీస్‌స్టేషన్ పరిధి, రామవరప్పాడు, నెహ్రూనగర్ వద్ద గల ఇళ్ళలో రాత్రిసమయంలో తలుపులు తెరచి ఉండటం గమనించి ఇంటిలోకి ప్రవేసించి సెల్‌ఫోన్‌లను దొంగిలించిన ఇద్దరు ది.02.11.17న సిసిఎస్ పోలీసులకు అందిన పక్కా సమాచరం మేరకు వారిని అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి రూ.15 వేలు విలువ చేసే 2 సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

విచారణలో...విజయవాడ, అజిత్‌సింగ్ నగర్‌కు చెందిన రాయిన అచ్యుత్ కుమార్ అలియాస్ అచ్యుత్ (19) టైల్స్ పనిచేస్తాడు చెడు వ్యసనాలకు అలవాటు పడి తేలికగా డబ్బులు సంపాదించాలని, ఈ క్రమంలో ది.20.08.2017న అజిత్‌సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి, లూనా సెంటర్ వద్దగల ఒక ఇంటిలో రాత్రి సమయంలో తలుపు తెరచి ఉండటం గమనించి ఇంట్లోకి ప్రవేసించి 1 సెల్‌ఫోల్ దొంగిలించినాడు దానిని అమ్ముకుని దానిద్వారా వచ్చే నగదుతో తన వ్యసనాలను తీర్చు కోవచ్చు అనుకున్నాడు.

అదేక్రమంలో విజయవాడ, పటమట పోలీస్‌స్టేషన్ రామవరప్పాడు, నెహ్రూనగర్‌కు చెందిన జువనైల్ చెడు వ్యసనాలకు అలవాటుపడి రామవరప్పాడు, నెహ్రూనగర్ వద్ద గల ఒక ఇంటిలో రాత్రి సమయంలో తలుపు తెరచి ఉండటం గమనించి ఇంట్లోకి ప్రవేసించి 1 సెల్‌ఫోల్ దొంగిలించినాడు దానిని అమ్ముకుని దానిద్వారా వచ్చే నగదుతో తన వ్యసనాలను తీర్చు కోవచ్చు అనుకున్నాడు.

ఈ నేపథ్యంలో అజిత్‌సింగ్ నగర్, పటమట పోలీస్‌స్టేషన్‌లలో భాదితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం సి.సి.ఎస్ పోలీసువారికి పంపగా సి.సి.ఎస్ పోలీసువారు పాతనేర్తులపైన నిఘాపెట్టగా ఈ క్రమంలో గవర్నర్ పేట పరిది, ఎన్.టి.ఆర్ కాంప్లేక్స్ వద్ద దొంగిలించిన సెలఫోన్స్‌ను రాయిన అచ్యుత్ కుమార్ అలియాస్ అచ్యుత్ (19) మరియు జువనైల్ అమ్ముతుండగా సి.సి.ఎస్ పోలీసువారికి రాబడిన సమాచారం మేరకు వారిద్దిరిని ది.02.11.17న అరెస్ట్ చేసి, వారి వద్దనుండి రూ.15 వేలు విలువ చేసే 2 సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

-- xx --